# ఇండియన్ ఎకానమీ

## జనాభా

★ భారతదేశంలో మొదటి అధికారిక జనగణనను ఏ సంవత్సరంలో నిర్వహించారు?

జ: 1872

★ మొదటి జనగణన ఎవరి హయాంలో జరిగింది?

జ: లార్డ్ మేయో

★ జనగణనను పదేళ్లకు ఒకసారి ఎవరి కాలం నుంచి ప్రారంభించారు?

జ: లార్డ్ రిప్పన్

★ స్వాతంత్ర్యం తర్వాత తొలి జనగణన ఏ సంవత్సరంలో జరిగింది?

జ: 1951

★ జనగణన ఏ జాబితాకు చెందింది?

జ: కేంద్ర జాబితా

★ ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

జ: జులై 11

★ జులై 11ను ప్రపంచ జనాభా దినోత్సవంగా ఎందుకు నిర్వహిస్తారు?

జ: 1987, జులై 11లో ప్రపంచ జనాభా 5 బిలియన్లు అయినందువల్ల నిర్వహిస్తున్నారు.

★ ప్రపంచంలో తొలిసారిగా కుటుంబ నియంత్రణను అమలు చేసిన దేశం?

జ: భారతదేశం

★ భారతదేశంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు ఏ సంవత్సరంలో ప్రారంభమయ్యాయి?

జ: 1952

★ కుటుంబ నియంత్రణ శాఖను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

జ: 1966

★ భారత్‌లో మొదటి జాతీయ జనాభా విధానాన్ని ఏ సంవత్సరంలో ప్రకటించారు?

జ: 1976

★ మొదటి జాతీయ జనాభా విధానాన్ని ప్రకటించిన ప్రధానమంత్రి?

జ: ఇందిరా గాంధీ

★ రెండో జాతీయ జనాభా విధానాన్ని ఏ సంవత్సరంలో ప్రకటించారు?

జ: 2000

★ 'భూమిపై పుట్టే ప్రతి బిడ్డా ఆర్థిక నరకం సృష్టిస్తాడు' అని ఎవరు చెప్పారు?

జ: మాల్థస్

★ 'భూమిపై పుట్టే ప్రతి బిడ్డా అభివృద్ధి కారకం' అని చెప్పింది?

జ: ఎడ్విన్ కానన్

★ జనాభా పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది ఎవరు?

జ: టి.ఆర్. మాల్థస్

★ 'కుటుంబంలో ప్రతి జననం ఒక శుభ గడియ. కానీ అది కుటుంబం, దేశం భరిస్తుందా అనేది ప్రశ్న' అని ఎవరు చెప్పారు?

జ: మాలిని బాలసింగం

★ కుటుంబ నియంత్రణను ప్రాధాన్యతా రంగంగా ఏ ప్రణాళిక నుంచి గ్రహించారు?

జ: 8వ ప్రణాళిక

★ రెండో జాతీయ జనాభా విధానం ప్రకారం ఏ సంవత్సరం నాటికి జనాభా స్థిరీకరణను లక్ష్యంగా నిర్ణయించింది?

జ: 2045

★ ఏ సంవత్సరంలో భారత జనాభా 100 కోట్లకు చేరింది?

జ: 2000, మే 11

★ జనాభా స్థిరీకరణకు రూ.100 కోట్ల నిధిని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

జ: 2000

★ సహజ మానవ వనరుల గుణాత్మక స్థాయి దేన్ని నిర్ణయిస్తుంది?

జ: ఆర్థికాభివృద్ధి

★ సహజ వనరుల సమర్థ వినియోగం దేని సామర్థ్యంపై ఆధారపడుతుంది?

జ: మానవ వనరులు

★ మానవ వనరులపై ప్రభుత్వం చేసే వ్యయాన్ని ఏమంటారు?

జ: మానవ మూలధనం

★ జనాభా పరిణామ సిద్ధాంతం దేన్ని తెలుపుతుంది?

జ: జనన మరణాల రేటు, ఆర్థికాభివృద్ధికి మధ్య సంబంధం

★ జనాభా పరిణామ సిద్ధాంతంలో ప్రధాన దశలు ఎన్ని?

జ: మూడు

★ జనాభా సిద్ధాంతం మొదటి దశ స్థితి ఏమిటి?

జ: జననాలు, మరణాల రేట్లు ఎక్కువ

★ భారతదేశంలో జనాభా పరిణామ సిద్ధాంత మొదటి దశ ఎప్పుడు ఉండేది?

జ: 1921కి పూర్వం

★ మొదటిదశలో ఆర్థిక వ్యవస్థ ఏ రంగంపై ఆధారపడి ఉండేది?

జ: ప్రాథమిక రంగం

★ జనాభా పరిణామ సిద్ధాంతం మొదటి దశలో జనాభా పెరుగుదల ఏ విధంగా ఉండేది?

జ: స్థిరంగా ఉండేది

★ జనాభా పరిణామ సిద్ధాంతంలో రెండో దశ స్థితి ఏ విధంగా ఉండేది?

జ: జననాలు ఎక్కువ, మరణాలు తక్కువ.

★ భారతదేశంలో జనాభా పరిణామ సిద్ధాంతం రెండో దశ ఏ కాలంలో ఉండేది?

జ: 1921

★ రెండో దశలో జనాభా పరిస్థితి ఏమిటి?

జ: జనాభా విజృంభణ/ విస్ఫోటనం.

**2011 అంశాలు**

| | | |
|---|---|---|
| జననాల రేటు | – | 21.8 |
| మరణాల రేటు | – | 7.1 |
| సంతాన రేటు | – | 2.5 |
| ప్రసూతి మరణాలు | – | 212 |
| శిశు మరణాలు | – | 44 |
| ఆయుర్దాయం | – | 66 |
| పురుషుల ఆయుర్దాయం | – | 64.6 |
| స్త్రీల ఆయుర్దాయం | – | 67.7 |

**2011 ప్రకారం కార్మిక భాగస్వామ్యం రేటు – 39.8**

పురుషుల రేటు – 53.3

స్త్రీల రేటు – 25.5

**మొత్తం కార్మికుల్లో ప్రధాన కార్మికుల శాతం – 75.2**

పురుషుల శాతం – 82.3

స్త్రీలు – 59.6

**మొత్తం కార్మికుల్లో ఉపాంత కార్మికులు – 24.8**

పురుషులు – 17.7

స్త్రీలు – 40.4

## 2011 జనగణన

★ 2011 సెన్సెస్ ప్రకారం భారత్ జనాభా?

జ: 121 కోట్లు

★ 2011 ప్రకారం అధిక జనాభా ఉన్న రాష్ట్రాలు?

జ: ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్

★ దేశంలో (2011) తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాలు?

జ: సిక్కిం, మిజోరాం, అరుణాచల్‌ప్రదేశ్

★ అధిక జనాభా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?

జ: దిల్లీ, పుదుచ్చేరి

★ అల్ప జనాభా ఉన్న కేంద్ర పాలిత ప్రాంతాలు ఏవి?

జ: లక్షదీవులు, దమణ్

★ భారతదేశ జనాభా వృద్ధిరేటు ఎంత?

జ: 17.7%

★ జనాభా వృద్ధిరేటు అధికంగా ఉన్న రాష్ట్రాలు?

జ: మేఘాలయ 27.9%, అరుణాచల్ ప్రదేశ్ 26.0%

★ జనాభా వృద్ధిరేటు తక్కువగా ఉన్న రాష్ట్రాలు?

జ: నాగాలాండ్ 0.6%, కేరళ 4.9%

★ జనాభా వృద్ధి అధికంగా ఉన్న కేంద్ర పాలిత ప్రాంతాలు?

జ: దాద్రానగర్ 55.9%, దమణ్ 53.8%

★ జనాభా వృద్ధి రేటు తక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?

జ: లక్షదీవులు 6.3%, అండమాన్ 6.9%

★ భారతదేశ జనసాంద్రత?

జ: 382

★ దేశంలో జనసాంద్రత అధికంగా ఉన్న రాష్ట్రాలు?

జ: బిహార్ 1106, పశ్చిమ్ బంగ 1028

★ దేశంలో అల్ప జనసాంద్రత ఉన్న రాష్ట్రాలు?

జ: అరుణాచల్ ప్రదేశ్ 17, మిజోరాం 52

★ దేశంలో జనసాంద్రత అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?

జ: దిల్లీ 11320, చండీగఢ్ 9258

★ దేశంలో జనసాంద్రత తక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?

జ: అండమాన్ 46, దాద్రానగర్ 700

★ భారతదేశ స్త్రీ, పురుష నిష్పత్తి?

జ: 943

★ స్త్రీ, పురుష నిష్పత్తి అధికంగా ఉన్న రాష్ట్రాలు?

జ: కేరళ 1043, తమిళనాడు 996

★ అల్ప స్త్రీ, పురుష నిష్పత్తి ఉన్న రాష్ట్రాలు?

జ: హరియాణా 879, జమ్మూ కశ్మీర్ 889

★ స్త్రీ, పురుష నిష్పత్తి ఎక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?

జ: పుదుచ్చేరి 1037, లక్షదీవులు 947

★ స్త్రీ, పురుష నిష్పత్తి తక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?

జ: దమణ్ 618, దాద్రానగర్ 774

★ దేశ సగటు అక్షరాస్యత ఎంత?

జ: 73%

★ అక్షరాస్యత అధికంగా ఉన్న రాష్ట్రాలు?

జ: కేరళ 94%, మిజోరాం 91.3%

★ అక్షరాస్యత తక్కువగా ఉన్న రాష్ట్రాలు?

జ: బిహార్ 61.8%, అరుణాచల్ ప్రదేశ్ 65.4%

★ అక్షరాస్యత అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?

జ: లక్షదీవులు 91.8%, దమణ్ 87.1%

★ అక్షరాస్యత తక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?

జ: దాద్రానగర్ 76.2%, పుదుచ్చేరి 85.8%

★ భారతదేశ బాలబాలికల నిష్పత్తి?

జ: 919

★ బాలబాలికల నిష్పత్తి అధికంగా ఉన్న రాష్ట్రాలు?

జ: అరుణాచల్ ప్రదేశ్ 972, మిజోరాం 970

★ బాలబాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న రాష్ట్రాలు?

జ: హరియాణా 834, పంజాబ్ 846

★ బాలబాలికల నిష్పత్తి అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం?

జ: అండమాన్ 968

★ బాలబాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం?

జ: చండీగఢ్ 880

**రచయిత: దాసరి రాజేందర్**

www.eenadupratibha.net